# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు    తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY



## విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..

మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954



Cerculated by Hyderbad, Nalgonda, Nizambad, Warngall, Khammam, Rangareddy, Kamareddy, Medak, Adilabad,Manchiryal, KarimNagar

పబ్లిషర్: హైదరాబాద్  సంపుటి : 1  సంచిక : 18  గురువారం 29- 8-2024  పేజీలు : 4  వెల రూ.- 3


## 'జన్‌ధన్'కు పదేళ్లు..

ప్రధాని మోదీ ప్రత్యేక పోస్టు



వివరాలు 2లో



### ఆక్రమణల కూల్చివేతలపై

# వెనక్కి తగ్గేది లేదు

మిగతా 2లో



- చెరువుల పరిరక్షణ తమ తొలి ప్రాధాన్యం
- జన్వాడా లీజుకు తీసుకున్నామని అప్పడు ఎందుకు చెప్పలేదు
- పదేళ్లు మంత్రిగా పనిచేసిన కెటిఆర్‌కు అనుమతులు తెలియవా
- నా కుటుంబ కబ్జాలు ఉంటే నిర్భయంగా తెలియచేయండి
- నాలాలను కబ్జా చేసిన నేతలను కెసిఆర్ సస్పెండ్ చేయాలి
- హరీష్ రావు ముందుకు వస్తే చెరువలు పరిరక్షణ కమిటీ వేస్తా
- మీడియాతో ఇష్టాగోష్టిలో సిఎం రేవంత్ రెడ్డి స్పష్టీకరణ

హైదరాబాద్,ఆగస్ట్28 మనవెలుగు

హైదరాబాద్ మహానగరంలో హైడ్రా కూల్చివేతలపై రాజకీయ ప్రకంపనలు రేగుతున్న వేళ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా ఎప్పటికీ వెనక్కి తగ్గదని పూర్తి స్పష్టత ఇచ్చారు. తన మొదటి ప్రాధాన్యత చెరువులను కాపాడటమేనని,

## హైదరాబాద్‌కు బయలుదేరిన ఎమ్మెల్సీ కవిత



న్యూఢిల్లీ,ఆగస్ట్28 మనవెలుగు

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో బెయిల్‌పై విడుదలైన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత హైదరాబాద్‌కు బయల్దేరారు. ఢిల్లీలోని తన నివాసం నుంచి ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు. సాయంత్రం వరకు ఆమె హైదరాబాద్ చేరుకుంటారు. ఆమె వెంట భర్త అనిల్, కేటీఆర్ ఉన్నారు. కాగా, శంషాబాద్ ఎయిర్‌పోర్టులో కవితకు ఘన స్వాగతం పలికేందుకు బీఆర్ఎస్ శ్రేణులు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. ఢిల్లీలోని తన నివాసం నుంచి ఎయిర్‌పోర్టుకు బయల్దేరే ముందు ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు

మిగతా 2లో



## ఉత్పత్తి రంగానికి కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం

- కొత్తగా 12 స్మార్ట్ పారిశ్రామిక నగరాల ఏర్పాటు
- ఎపిలో ఓర్వకల్లు, తెలంగాణలో జహీరాబాద్‌లకు ఛాన్స్
- కేబినేట్ నిర్ణయాలు వెల్లడించిన మంత్రి అవ్వినీ వైష్ణవ్

2లో

## వేములవాడలో శాశ్వత అన్నదానం ఏర్పాటు

గోశాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



వేములవాడ,ఆగస్ట్28 **మనవెలుగు**

తిరుమలలో లాగా వేములవాడలో శాశ్వత అన్నదానం ఏర్పాటు కోసం ప్రయత్నాలు చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. దక్షిణ కాశిగా పేరుగాంచిన వేములవాడలో కోడెల రక్షణపై సీఎం ఆదేశాలతో గోశాల ఆధునీకరణ చేస్తున్నామని చెప్పారు.రాష్ట్రంలో అత్యధికంగా భక్తులు వచ్చేది వేములవాడకేనని, పేదల పెన్నిధి అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. వేద పండితులు, శృంగేరి పీఠా ధిపతులతో చర్చించి త్వరలోనే ఆలయ అభివృద్ధికి పునాదులు వేస్తామని రోడ్డు రవాణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం ఆయన ప్రభుత్వ

- మిగతా 2లో పేజిలో



## ఫిర్యాదులపై ఆధారాల సేకరణ

- పరిశీలించి..నిర్ధారించుకుంటున్న హైడ్రా

- తాజాగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కాలేజీలకు నోటీసులు

2లో

### చెరువుల ఆక్రమణలపై

## శ్వేతపత్రం విడుదల



- ఎన్ని చెరువులు కబ్జాకు గురయ్యాయో చూడాలి
- పాఠ్యాంశంగా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం
- రుణమాఫీ అందరికీ వర్తింప చేయాల్సిందే
- కవితకు బెయిల్‌పై రాజకీయ విమర్శలు సరికాదు
- సిపిఐ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్

వివరాలు 2లో

## మేనిఫెస్టో హామీలకు కాంగ్రెస్ మంగళం



కత్తిమీద సాములా పంటలు పండించడం...విక్రయించడం

రైతు వ్యతిరేక విధానాలు ఇప్పటికైనా వీడండి- సిఎం రేవంత్‌కు హరీష్ రావు లేఖ

హైదరాబాద్,ఆగస్ట్28 **మనవెలుగు** మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలకు కాంగ్రెస్ నేతలు మంగళం పాడారని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ఎద్దేవా చేశారు. అదే తీరుగా ఇప్పుడు మద్దతు ధర ప్రకారం పంటలు కొనుగోలు చేసే బాధ్యతను విస్మరిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పాలనలో పంటలు పండించడం, పండించిన పంటలను విక్రయించుకోవడం రైతన్నకు కత్తిమీద సాముగా మారిందన్నారు. నమ్మి ఓటేసినందుకు నట్టేట ముంచుతున్న తీరును రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఇప్పటికైనా కళ్లు తెరిచి

మిగతా 2లో

## సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం

- ఏర్పాటుకు సంబంధించి భూమిపూజ
- డిసెంబర్ 9నాటికి విగ్రహావిష్కరణ
- పూజలో పాల్గొన్న సిఎం రేవంత్, మంత్రులు



వివరాలు 2లో

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
గురువారం 29 ఆగష్టు 2024

## హైదరాబాద్‌కు బయలుదేరిన ఎమ్మెల్సీ కవిత

(మొదటి పేజీ (తరువాయి)




. న్యాయం గెలిచిందని అని అన్నారు. తన పోరాటం కొన సాగు తుందని చెప్పారు. ఎప్ప టికైనా నిజమే గెలుస్తుం దని వ్యాఖ్యా నించారు. ఈ సంద ర్భంగా జై తెలంగాణ అంటూ నినాదాలు చేశారు. సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఢిల్లీ నుంచి హైదరాబాద్ కు బయలుదేరారు. ఐదు నెలల తరువాత కవితకు ఎట్టకేలకు బెయిల్ రావడం తెలిసిందే. మంగళవారం బెయిల్ రావడంతో రాత్రి 9 గంటలకు తిహార్ జైలు నుంచి కవిత విడుదల కాగా, భర్త అనిల్, సోదరుడు కేటీఆర్ సహా బీఆర్ఎస్ నేతలు ఆమెను రిసీవ్ చేసుకున్నారు. అక్కడి నుంచి రాత్రి ఢిల్లీలోని బీఆర్ఎస్ పార్టీ ఆఫీసుకు వెళ్లారు. బుధవారం రౌస్ అవెన్యూ కోర్టులో కేసు విచారణకు ఆన్ లైన్ వేదికగా హాజరయ్యారు. అది పూర్తయ్యాక భర్త అనిల్, సోదరుడు కేటీఆర్, బీఆర్ఎస్ నేతలతో కలిసి ప్రత్యేక విమానంలో ఢిల్లీ నుంచి హైదరాబాద్ కు బయలుదేరారు.

## చెరువుల ఆక్రమణలపై శ్వేతపత్రం విడుదల

హైదరాబాద్,ఆగస్ట్28(: హైదారాబాద్ జంట నగరాల పరిధిలో ఎన్ని చెరువులు కబ్జాకు గురయ్యాయో వాటి జాబితాను హైడ్రా విడుదల చేయాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని పాఠ్య పుస్తకాలలో చేర్చాలని కూనంనేని కోరారు. ఆర్ఎస్ఎస్ కు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాలకు సంబంధం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అందరికీ రుణమాఫీ చేయాలన్నారు. మంత్రులు ఒక్కొక్కరు ఒక్కో మాట కాకుండా అందరూ కలిసి ఒకే మాట చెప్పాలని డిమాండ్ చేశారు. అయితే రుణమాఫీ విషయంలో బీఆర్ఎస్‌తో పోల్చితే కాంగ్రెస్ వెయ్యి పాళ్ళు నయమని కూనంనేని ప్రశంసించారు. ఇదే సందర్భంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పెద్ద ఎత్తున విమర్శలు గుప్పించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రుణమాఫీ విషయంలో పట్టింపులు ఎందుకని కూనంనేని ప్రశ్నించారు. ఇచ్చినవి ఇచ్చామని.. ఇవ్వనివి లేదని చెప్పాలని పేర్కొన్నారు. రేషన్ కార్డుకు నిబంధన ఎందుకని ఆయన ప్రశ్నించారు. చిన్న ప్రభుత్వ ఉద్యోగులు ఉంటారని.. వారికి రుణమాఫీ చేయరాఅని కూనంనేని నిలదీశారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టు అందరికీ రుణమాఫీ చేయాలన్నారు.సీఎం రేవంత్ రెడ్డి పులిమీద స్వారీ చేస్తున్నారని అన్నారు. చెరువుల ఆక్రమణలపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఐపీఎస్ రంగనాథ్ మంచి మనిషి అని... పనిలో స్పీడ్ ఉందని కూనంనేని కొనియాడారు. చెరువులు, శికం భూమిలో పర్మిషన్ ఇచ్చిన అధికారులు, మంత్రులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్‌ను రాజకీయం చేస్తున్నారని విమర్శించారు.

## మేనిఫెస్టో హామీలకు కాంగ్రెస్ మంగళం

(మొదటి పేజీ (తరువాయి)

వ్యవసాయ, రైతు వ్యతిరేక విధానాలను వీడాలన్నారు.

మార్క్ ఫెడ్ ద్వారా పెసర కొనుగోలు కేంద్రాలు, జిల్లాల్లో తక్షణం ఏర్పాటు చేయాలన్నారు. రైతులు నష్టపోకుండా చూడాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని హరీష్ రావు పేర్కొన్నారు. ఆహార పంటల బదులు పప్పుధాన్యాల సాగుతో మెరుగైన లాభాలు సాధించ వచ్చన్న రైతుల ఆశలు అడియాశలు చేసేలా మీ ప్రభుత్వం వ్యవహరించడం శోచనీయమని సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు బహిరంగ లేఖ రాశారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది క్వింటా పెసరకు మద్దతు ధర రూ. 8,682 ప్రకటించినప్పటికీ ఆ ధరకు ఎవరూ కొనుగోలు చేయని పరిస్థితి నెలకొందన్నారు. దీంతో వ్యవసాయ మార్కెట్లు, గ్రామీణ ప్రాంతాల వ్యాపారులకు పంటను క్వింటా రూ. 6,000 నుంచి రూ. 6,500 మధ్యనే రైతులు విక్రయిన్నారని హరీష్ రావు పేర్కొన్నారు.

## 'జన్‌ధన్'కు పదేళ్లు.. ప్రధాని మోదీ ప్రత్యేక పోస్టు

ఢిల్లీ: దేశ ప్రజల సమ్మిళిత ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన' పథకానికి నేటితో పదేళ్లు పూర్తయింది. ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో సమ్మిళిత అభివృద్ధికి తోడ్పేందుకు రూపొందించిన ఎన్నో ఆర్థిక పథకాల్లో ఇదీ ఒకటి. ఈ సందర్భంగా ప్రధాని 'ఎక్స్' (ట్విటర్) వేదికగా హర్షం వ్యక్తం చేశారు. ఈ పథకం విజయవంతం చేసిన లబ్ధిదారులకు అభినందనలు తెలిపారు.

"సమ్మిళిత ఆర్థికాభివృద్ధిని పెంపొందించడంతో పాటు కోట్లాది మందికి.. ముఖ్యంగా మహిళలు, యువత, అణగారిన వర్గాలకు గౌరవాన్ని అందించడంలో ఈ పథకం అత్యంత ముఖ్యమైంది. ఇది దేశ ప్రజల గౌరవం, సాధికారత, దేశ ఆర్థిక వ్యవస్థను వృద్ధి బాటలో నడిపేందుకు ఎంతో ఉపయోగపడింది" అని ప్రత్యేక పోస్టులో ప్రధాని పేర్కొన్నారు.

## ఫిర్యాదులపై ఆధారాల సేకరణ

హైదరాబాద్,ఆగస్ట్28 ఆక్రమణలపై వస్తున్న ఫిర్యాదులను పరిశీలించి, నిర్ధారించుకుంటున్న హైడ్రా నోటీసులు ఇస్తోంది. నేరుగా కూల్చివేతలకు దిగుతోంది. తాజాగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి హైడ్రా షాక్ ఇచ్చింది. మర్రి రాజశేఖర్ ఇంజినీరింగ్ కాలేజీలకు హైడ్రా నోటీసులు పంపింది. దుండిగల్‌లోని ఎంఎల్ఆర్ఐటీ, ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఏరోనాటికల్ ఇంజినీరింగ్ కాలేజీలను అక్రమంగా నిర్మించారంటూ హైడ్రా నోటీసులు పంపింది. వీటిని చిన్న దామెర చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలో కట్టారంటూ ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో అధికారులు నోటీసులు పంపించారు. దీనిపై 15రోజుల్లో వివరణ ఇవ్వాలని నోటీసులో పేర్కొన్నారు. కాలేజీలకు ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకో వాలని లేనిపక్షంలో తగిన చర్యలు తప్పవంటూ రాజశేఖర్ రెడ్డిని హైడ్రా హెచ్చరించింది. దామెర చెరువులో నిర్మించిన మర్రి రాజశేఖర్ రెడ్డి కాలేజీలను ఇటీవల హైడ్రా బృందం పరిశీలించింది.

# వేములవాడలో శాశ్వత అన్నదానం ఏర్పాటు

(మొదటి పేజీ (తరువాయి)

విప్ అది శ్రీనివాస్‌తో కలిసి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..తాను రాజన్న భక్తుడినని తెలిపారు. రాబోయే కార్తీక మాసంలో నిత్యా న్నదానం చేయాలనే ఆలోచన ఉంది. తెలంగాణలో అత్యధింగా భక్తులు వచ్చే టెంపుల్ వేములవాడేనని.. మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. నేను రాజన్న భక్తుడిని, దక్షిణ కాశి వేములవాడ అని అన్నారు. వేద పండితుల, శృంగేరి పీఠాధిపతుల అనుమతితో త్వరలోనే ఆలయ అభివృద్ధికి పునాదులు వేస్తామన్నారు. రాబోయే కార్తీక మాసంలో నిత్యాన్నదానం చేయాలని ఆలోచన చేస్తామని.. తిరుమల లాగా శాశ్వత అన్నదానం ఏర్పాటు కోసం ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. సీఎంకు చిరకాల జ్ఞాపకం కోసం నేను, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో కలిసి శాశ్వత అన్నదానం ఏర్పాటు చేస్తామన్నారు. కోడెల రక్షణపై సీఎం ఆదేశాలతో గోశాల ఆధునీకరణ చేస్తున్నామని.. భక్తుల సౌకర్యాల కోసం వసతి గదుల నిర్మాణం చేస్తామని పేర్కొన్నారు.--



తెలంగాణ మంచి వర్షాలతో బాగుండాలని రాజన్నను వేడుకున్నానని అన్నారు. భక్తుల సౌకర్యార్థంవసతి గదుల నిర్మాణం చేస్తాం. తెలంగాణ రాష్ట్రం మంచి వర్షాలతో బాగుండాలని రాజన్నను వేడుకున్నట్లు ఆయన తెలిపారు

# ఆక్రమణాల కూల్చివేతలపై వెనక్కి తగ్గేది లేదు

(మొదటి పేజీ (తరువాయి)

పార్టీలతో సంబంధం లేదని చెప్పారు. హైడ్రా తన పని తాను చేసుకుంటూ పోతుందని ఆయన స్పష్టం చేశారు. ' ఓల్డ్ సిటీ కాదు ఏ సిటీ అయినా వెనక్కి తగ్గేది లేదు' అని హెచ్చరించారు. 'హైడ్రా హైదరాబాద్‌కు మాత్రమే ఇప్పటివరకు పరిమితం. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్, చెరువులు నాళాలపై కూల్చివేతలకు తొలి ప్రాధాన్యత ఇస్తాం. నిబంధనలు పాటించని భవనాలను కూల్చివేస్తాం. తొలి కూల్చవేత మొదలుపెట్టిందే కాంగ్రెస్ నేత పల్లం రాజు నుంచేనని అన్నారు. కేటీఆర్ ఫామ్ హౌస్‌కి అనుమతి సర్పంచి నుంచి తీసుకున్నాం అని అంటున్నారు. సర్పంచ్ ఎలాంటి అధికారిక అనుమతులు ఇవ్వరని మున్సిపల్ మంత్రిగా పనిచేసిన కెటిఆర్‌కు తెలియదా అన్నారు.. జన్వాడ ఫామ్‌హౌస్ లీజుకు తీసుకున్నట్లు అఫిడవిట్‌లో కేటీఆర్ ఎందుకు ప్రస్తావించలేదు. నిర్మాణాలకు అధికారులే అనుమతి ఇస్తారు.. సర్పంచ్‌లు కాదని పదేళ్లు మంత్రిగా పనిచేసిన ఆయనకు తెలియదా?నా కుటుంబం కబ్జా చేసినట్లు కేటీఆర్ చూపిస్తే దగ్గరుండి కూల్చివేయిస్తా. విద్యా సంస్థల ముసుగులో కబ్జా చేస్తే ఊరుకోం అన్నారు. హైడ్రా కూల్చివేతలపై ఒత్తిళ్లు వస్తున్నాయి.. అయినా ఎదుర్కొంటాం.. వెనక్కి తగ్గేది లేదని సీఎం వ్యాఖ్యానించారు.ప్రజా ప్రయోజనాల కోసమే కూల్చివేతలు జరుగుతున్నాయి. గత పదేళ్లలో చెరువులను, నాలాలను కబ్జా చేసి కట్టినందుకు ఎమ్మెల్యేలను పార్టీ నుంచి కేసీఆర్ సస్పెండ్ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ మేరకు బుధవారం ఆయన మీడియాతో చిట్ చాట్ చేశారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు బెయిల్ లభించడంపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. కేవలం ఐదు నెలల్లో కవితకు బెయిల్ ఎలా వచ్చిందని సందేహం వ్యక్తం చేశారు. మనీష్ సిసోడియాకు బెయిల్ రావడానికి 15 నెలలు సమయం పట్టిందని, సీఎం కేజ్రీవాల్‌కు ఇప్పటికీ బెయిల్ రాలేదని ఆయన ప్రస్తావించారు. కవితకు ఇంత త్వరగా బెయిల్ రావడానికి బీజేపీ మద్దతు ఉందని అనుకుంటున్నట్టు రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఎంపీ ఎన్నికల్లో బీజేపీ కోసం బీఆర్ఎస్ పని చేసిందని, 8 సీట్లలో బీజేపీ గెలవడానికి హరీష్ రావు పనిచేశారని విమర్శించారు. బీజేపీ - బీఆర్ఎస్ ఒప్పందం ప్రకారమే కవితకు బెయిల్ వచ్చిందని అన్నారు. అక్రమ కట్టడాలపై ప్రజా కోర్టులోనే తేల్చుకుందామని రేవంత్ రెడ్డి అన్నారు. '

నా కుటుంబ సభ్యులకు చెందిన అక్రమ కట్టడాలు ఉంటే ఆధారాలు తీసుకుని రావాలి. నేను కేటీఆర్ ఫామ్ హౌస్ అక్రమ కట్టడం అని ఆధారాలతో అక్కడికి వెళ్లాను. కేటీఆర్‌కి దమ్ముంటే నా కుటుంబ సభ్యులు లేదా నావి అక్రమ కట్టడాలు ఉంటే ఆధారాలతో రావాలి.

111 జీవోపై సుప్రీంకోర్టు, ఎన్జీటీ మార్గదర్శకాలను పాటిస్తున్నాం. చెరువులు, కుంటలలో కొన్ని భవనాలు కట్టుకోవ డానికి సుప్రీంకోర్టు మినహాయింపు ఇచ్చింది. సెక్రటేరి యెట్, జీహెచ్ఎంసీ లాంటి భవనాలకు సుప్రీంకోర్టు అనుమతి ఉంది. రాయదుర్గంలో కూల్చివేత సరైనదే. ఆ భూమి ప్రభుత్వ భూమి' అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మాజీ మంత్రి కేటీఆర్ కొడంగల్‌కు వెళ్తానంటే స్వాగతిస్తానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ' కేటీఆర్ కొడంగల్‌కు వెళ్లి అక్కడ రైతులతో మాట్లాడాలి. కేటీఆర్‌ను వాళ్ల తండ్రి కేసీఆర్ నమ్మడు. కర్ణాటకలో వాల్మీకి స్కామ్‌తో మాకు సంబంధం లేదు. తెలంగాణ ఖాతాలు ఉన్నంత మాత్రాన మాకు సంబంధం ఉంటుందా?. వాల్మీకి స్కామ్‌లో బీఆర్ఎస్ నేతలకే లింకులు ఉండొచ్చు. డ్రగ్స్ కోసం కొంతమంది బీఆర్ఎస్ నేతలు బెంగుళూరు వెళ్లడం అందరికీ తెలిసిందేనని సీఎం అన్నారు. నేను రేవంత్ రెడ్డినని, తనకు, కేసీఆర్‌కు పోలిక ఏంటి సీఎం అన్నారు. ' నేను కొడంగల్, కోస్గి, కొండారెడ్డి పల్లికి మాత్రమే హెడ్‌ను కాదు. రాష్ట్రానికి హెడ్‌ను నేను రాష్ట్రానికి ముఖ్యమంత్రిని. కేసీఆర్ ప్రతిపక్ష నాయకుడు. ఆయన బయటకు రావాలి ప్రజల కోసం పోరాటం చేయాలి. కేసీఆర్‌కు ప్రతిపక్ష నాయకుడు హోదాలో జీతాలు ఇస్తున్నాం. జీతం తీసుకుంటున్నందుకు ప్రజల్లో తిరగాలి. ప్రభుత్వ వ్యవస్థలను వాడుకుంటున్న ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ పనిచేయకపోతే ఎలా?' అని సీఎం పేర్కొన్నారు.రుణమాఫీపై ధర్నాలు చేసేది బీఆర్ఎస్ కార్యకర్తలేనని, బీఆర్ఎస్ ధర్నాల్లో రైతులు లేరని, వాళ్ల పార్టీ కార్యకర్తలే ఉన్నారని విమర్శించారు. 'హరీష్ రావు, కేటీఆర్ రాష్ట్రంలోని అన్ని గ్రామాలు తిరిగి రైతుల లిస్టు తయారు చేసి కలెక్టర్లకు ఇచ్చి పదేళ్లు చేసిన పాపాలను కడుక్కోవాలని సేచించారు. పార్టీలో చేరేవారు మా పాలన నచ్చి చేరుతున్నారు. మేము ఎవరిని భయపెట్టి పార్టీలో చేర్చుకోవడం లేదు. మాకు కావలసినంత బలం ఉంది. చెరువులపై హరీష్ రావుకు మంచి అవగాహన ఉంది.

అందుకే ఆయన హయాంలో కమిషన్ కాకతీయ వచ్చింది. చెరువుల కబ్జాలపై నిజనిర్ధారణ కమిటీ వేద్దాం. హరీష్ రావును ముందు పెడదాం. ఎవరి కబ్జాలు ఏంటో అప్పుడు తేలుతుంది.' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

హరీష్ రావు దొంగ అని తనకు తెలుసునని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. 'రుణమాఫీపై హరీష్ రావు చేసిన సవాల్‌కు కట్టుబడి లేడు. రాజీనామా చేయ కుండా హరీష్ రావు పారిపోయారు. ఓడిపో యిన దొంగ హరీష్ రావు. రుణమాఫీ అనేది నా కమిట్మెంట్ నేను చెప్పాను చేసి తీరాను. ఇచ్చిన హామీలపై మూడు పార్టీలు బహిరంగ చర్చలు జరుపుదాం. అన్ని పార్టీల మేనిఫెస్టోలపై ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు పెట్టి చర్చిద్దాం. కేసీఆర్ అసెంబ్లీకి రావాలి. అప్పుడు కూడా పారిపోవద్దు. ఇచ్చిన మాట ప్రకారం రూ. 2 లక్షల వరకు రుణమాఫీ చేశాం. రుణమాఫీ కాలేదు అంటే కేటీఆర్, హరీష్ రావు గ్రామాలు తిరగాలి. రాష్ట్రంలో అన్ని గ్రామాలు తిరిగి రైతుల ఖాతాలను లిస్టు తయారు చేసి కలెక్టర్లకి ఇవ్వాలి.

## సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం



హైదరాబాద్,ఆగస్ట్28: తెలంగాణ సచివాలయంలో డిసెంబర్ 9 నాటికి తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుకు ప్రభుత్వం ఏర్పాట్లు పూర్తి చేసింది. ఇప్పటికే స్థలప రిశీలన చేసిన చోట విగ్రహం ఏర్పాటుకు పూను కుంది. ఈ మేరకు బుధవారం భూమి పూజ నిర్వహించింది. సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పక్రియ చేపట్టారు. వేదమంత్రాలుగా సాక్షింగా 11 గంటలకు రేవంత్ రెడ్డి భూమి పూజ నిర్వహించారు. సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రు లు, అధికారులు పలుమార్లు చర్చించి సచివాలయంలో పోర్టికోకు ఎదురుగా విగ్రహం ఏర్పాటుకు నిర్ణయించారు. మెయిన్ గేట్ నుంచి భవనం లోపలకు వెళ్ళే క్రమంలో అందరికీ కనిపించేలా దాన్ని రూపొందిస్తున్నారు.

అక్కడే ఇవాళ భూమి పూజ జరిగింది. దీన్ని శరవేగంగా డిసెంబర్ 9 నాటికి పూర్తి చేయాలి ప్రభుత్వం సంకల్పించింది. 2009లో డిసెంబర్ 9న అప్పటి కేంద్ర హోమంత్రి చిదంబరం తెలంగాణ ఇస్తున్నట్టు ప్రకటించారు. అందుకే ఆ తేదీన విగ్రహావిష్కరణ చేయాలని నిర్ణయించారు. జవహర్‌లాల్ నెహ్రూ ఫైన్ ఆర్ట్స్ యూనివర్శిటీ ఆర్టిస్టులు, తెలంగాణకు చెందిన కళాకారులు రూపొందించిన తెలంగాణ తల్లి విగ్రహాలను పరిశీలించిన తర్వాత ఫైనల్ విగ్రహాన్ని ఖరారు చేయనున్నారు. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే ఉంటుందంటున్నారు. విగ్రహం తెలంగాణ సంస్కృతి చాటి చెప్పేలా ఉంటుందని చెబుతున్నారు. తెలంగాణ ప్రజల దయాగుణం, త్యాగనిరత, మహిళల రూపం అన్నీ కలిసేలా రూపొందించనున్నారు. దసరా వరకు మంచిరోజులు లేవని వేదపండితులు చెప్పడంతోనే ఇప్పుడు హడావుడిగా భూమిపూజ కార్యక్రమం నిర్వహించామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

## ఉత్పత్తి రంగానికి కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం

న్యూఢిల్లీ,ఆగస్ట్28: ఉత్పత్తి రంగానికి కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. భారత్‌లో ఉత్పత్తి చేసేందుకు అనేక దేశాలు ముందుకొస్తున్నాయని, ఈ రంగంలో పెట్టుబడులు పెరుగుతున్నాయని అన్నారు. కేంద్ర కేబినెట్ సమావేశం బుధవారం జరిగింది. ఇందులో తీసుకున్న నిర్ణయాలను మంత్రి వెల్లడించారు. తయారీ రంగానికి మరింత ఊతమిచ్చేలా దేశంలోనే కొత్తగా 12 స్మార్ట్ పారిశ్రామిక నగరాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దీని ద్వారా 10లక్షల ఉద్యోగాల కల్పన జరుగుతుందని తెలిపారు. 'రూ. 28,602 కోట్ల పెట్టుబడితో 10 రాష్ట్రాల్లో 12 కొత్త పారిశ్రామిక కారిడార్ల ను ఏర్పాటు చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఆంధ్రప్రదేశ్‌లోని ఓర్వకల్లు-కొప్పర్తి, తెలంగాణలోని జహీరాబాద్, రాజస్థాన్‌లోని జోధ్‌పుర్-పాలి, ఉత్తరాఖండ్‌లోని ఖుర్పియా, పంజాబ్‌లోని రాజ్‌పురా-పాటియాలా, మహారాష్ట్రలోని దిఘి, కేరళలోని పాలక్కడ్, యూపీలోని ఆగ్రా-ప్రయాగ్‌రాజ్, బిహార్‌లోని గయలో ఈ కారిడార్లను ఏర్పాటు చేయనున్నాం. ఈ ప్రణాళికలతో 10లక్షల మందికి నేరుగా ఉద్యోగాల కల్పన.. మరో 30లక్షల మందికి పరోక్షంగా ఉపాధి లభించనుంది. ఈ కారిడార్లు దాదాపు రూ. 1.52 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షిస్తాయి' అని వివరించారు. 'కడప జిల్లా కొప్పర్తి లో పారిశ్రామిక హబ్ కింద 2,596 ఎకరాలను అభివృద్ధి చేస్తాం. దీని కోసం రూ. 2,137కోట్లను ఖర్చు చేయనున్నాం. ఈ హబ్‌తో 54వేల మందికి ఉపాధి లభిస్తుంది. కర్నూలు జిల్లా ఓర్వకల్లు (క్షసలజీజీ)లో 2,621 ఎకరాల్లో పారిశ్రామిక కారిడార్‌ను ఏర్పాటు చేస్తాం.

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
గురువారం 29 ఆగస్టు 2024

# గంజాయి మొక్కలు స్వాధీనం చేసుకున్న పోలీసులు



ఆదిలాబాద్, (మన వెలుగు ) ఆగస్టు 28 : గంజాయి మొక్కలు స్వాధీనం చేసుకున్న పోలీసులు. వివరాల్లోకి వెళితే...ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలోని సాలెగూడ శివారులో గిరిజన రైతులు పండిస్తున్న గంజాయి పంటను పోలీసులు గుర్తించారు. గ్రామానికి చెందిన నైతం జ్యోతిరామ్, నైతం మంతులు తమ చేనులో పత్తి పంట మధ్యలో 50 గంజాయి మొక్కలను గుర్తించినట్లు పేర్కొన్నా రు. ఈ సందర్భంగా వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ మేరకు గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ సునీల్ తెలిపారు.

# తెలంగాణ హక్కుల సాధనకు పోరాడే నేత అభిషేక్ సింఘ్వి

- తెలంగాణ నుంచి రాజ్యసభ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎంపిక కావడం హర్షనీయం

- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు



కరీంనగర్ ప్రతినిధి, ( మన వెలుగు ) ఆగస్టు 28 : తెలంగాణ కోటాలో రాజ్యసభ సభ్యుడిగా కాంగ్రెస్ జాతీయ అధికార ప్రతినిధి అభిషేక్ మను సింఘ్వి ఎంపిక కావడం హర్షనీయమని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజక వర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన హక్కుల సాధనకు కేంద్ర ప్రభుత్వంపై పోరాడి సాధించే సత్తా ఉన్న నేత అభిషేక్ సింఘ్వి అని చెప్పారు. అలాంటి నేత తెలంగాణ కోట నుంచి రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికయ్యేలా సహకరించిన కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి దీపా దాసు మున్షీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ఎమ్మెల్యేలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన అంశాలను సభలో గట్టిగా ప్రస్తావించి వాటి పరిష్కారానికి అభిషేక్ సింఘ్వి కృషి చేస్తారనే నమ్మకముందని వెలిచాల రాజేందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రానికి దక్కాల్సిన హక్కుల పరిష్కారానికి ప్రత్యేకంగా కృషి చేస్తారని పేర్కొన్నారు. 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహించిన బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు, లోక్సభ సభ్యులు పలు విభజన అంశాలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించాలని ఆరోపించారు. రాష్ట్రానికి రావలసిన నిధులు తేవడంలోనూ వారు వైఫల్యం చెందారని విమర్శించారు. తెలంగాణ హక్కుల సాధనకు ఏమాత్రం పోరాడలేదని పేర్కొన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు, రాజ్యసభ సభ్యులు రాష్ట్రానికి దక్కాల్సిన హక్కులు పలు అంశాల సాధనకు కేంద్ర ప్రభుత్వంపై పోరాడుతున్నారని తెలిపారు. దేశంలోనే ప్రముఖ అడ్వకేట్ గా పేరొందిన అభిషేక్ సింఘ్వి రాజ్యసభ సభ్యుడిగా ఎంపిక కావడం రాష్ట్రానికే మార్గదర్శిలాగా ఢిల్లీలో ఉండడం అభినందనీయమని వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు.ం

# బెయిల్ వచ్చినంత మాత్రాన కవిత కడిగిన ముత్యమెలా అవుతుంది.

- పులి ఆంజనేయులు గౌడ్, జిల్లా కాంగ్రెస్ ఓబీసీ సెల్ చైర్మన్




కరీంనగర్ ప్రతినిధి, ( మన వెలుగు ) ఆగస్టు 28 :లిక్కర్ కుంభకోణంలో ఎమ్మెల్సీ కవితకు బెయిల్ రావడంలో బిజెపి బిఆర్ఎస్ రహస్య స్నేహం ఉందని రాష్ట్రవ్యాప్తంగా రాజకీయా లకతీతంగా చర్చ జరుగుతుంది. ఇటీవల ఢిల్లీ పర్యటన చేపట్టిన బిఆర్ఎస్ నేతలు త్వరలోనే ఎమ్మెల్సీ కవితకు బెయిల్ మంజూరు అవుతుందని చెప్పడం వారు చెప్పినట్లుగానే కవితకు బెయిల్ రావడంలో జరిగిన రాజకీ య జిమ్మిక్కులను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు.

ఒలంపిక్స్ పథకం సాధించిన విధంగా ఎమ్మెల్సీ కవిత కు బేయిలు రావడంతో రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ నేతలు సంబరాలు జరపడం విడ్డూరంగా ఉంది. లిక్కర్ కుంభకోణం లో 166 రోజులు జైలు శిక్ష అనుభవించిన ఎమ్మెల్సీ కవిత ను ఈడి, సిబిఐ నిర్దోషిగా ప్రకటించక ముందే ఈ కేసులో కవిత పాత్ర ముగిసినట్లుగా తెలంగాణ ప్రజలను బిఆర్ఎస్ నేతలు తప్పుదోవ పట్టిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ 8 లోక్ సభ సీట్లను గెలవడం కోసం కెసిఆర్ సహకరించినాడనే ది వాస్తవం కాదని కేంద్రమంత్రి బండి సంజయ్ చెప్పగలరా అని,పథకం ప్రకారమే కాంగ్రెస్ పార్టీపై బిజెపి బిఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తున్నారు. బండి సంజయ్ ఉద్వేశపూ రిత ప్రసంగాలు చేయడంపై ఉన్న అవగాహన రాజకీయాలపై లేదు.. కవిత బెయిల్ కోసం కాంగ్రెస్ పార్టీ లాయర్లు కృషి చేశారు అని విమర్శలు చేయడమే ఇందుకు నిదర్శనం.

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని పులి ఆంజనేయులు గౌడ్, జిల్లా కాంగ్రెస్ ఓబీసీ సెల్ చైర్మన్ అన్నారు.

# ఓయో హెూటల్ నిర్వాహకుడి నిర్వాకం..

## రూమ్స్‌లో సీసీ కెమెరాలు



శంషాబాద్, ( మన వెలుగు ) ఆగస్టు 28 : శంషాబాద్‌లో ఓయో హెూటల్ నిర్వాహకుడి నిర్వాకం తాజాగా వెలుగు చూసింది. హెూటల్ గదిలో రహస్య సీసీ కెమెరాను హెూటల్ నిర్వాహకుడు ఏర్పాటు చేశాడు. రూమ్ అద్దెకు తీసుకున్న వ్యక్తుల అశ్లీల చిత్రాలను చిత్రీకరించి బాధితులను ఓయో హెూటల్ నిర్వాకుడు బెదిరిస్తున్నాడు. హెూటల్ నిర్వాహకుడి బాధను ఎదుర్కొంటున్న ఓ జంట పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు హెూటల్‌ను తనిఖీ చేసి రహస్య సీసీ కెమెరాలను స్వాధీనం చేసుకు న్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకొని పోలీసులు విచారణ చేపట్టారు. నిందితుడు వద్ద నుంచి రెండు ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఘటనపై కేసు నమోదు చేసుకుని రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఓయో రూమ్స్ ఎక్కువగా అసాంఘిక కార్యకలా పాలకు అడ్డాగా నిలుస్తున్నాయి. ఈ క్రమంలోనే దీనిని క్యాష్ చేసుకునేందుకు నిర్వాహకులు సిద్ధమవుతున్నారు. గ్రేటర్ వ్యాప్తంగా ఎక్కడపడితే అక్కడ విచ్చల విడగా ఓయో హెూటళ్లు వెలిశాయి. ఇవి యువతీయువకులు ఏకాంతంగా గడిపేందుకు బెస్ట్ లొకేషన్‌గా మారుతున్నాయి. కొన్ని ఓయో రూమ్స్ డ్రగ్స్‌కు కూడా కేంద్రాలుగా మారుతున్నాయి. ఆన్ లైన్ లో రూమ్స్ బుక్ చేసుకుంటున్న యువత గదులలో విచ్చల విడిగా మద్యం సేవిస్తూ.. డ్రగ్స్ తీసుకుంటున్నారు. గదులలో ఇద్దరికి మించి మూడవ వ్యక్తికి అనుతించకపో వడంతో వీటి పట్ల యువతీ, యువకులు ఆకర్షితులవుతు న్నారు. ఇలాంటి వ్యవహారాలన్నింటినీ ఓయో హెూటల్ నిర్వాహకులు క్యాష్ చేసుకుంటున్నారు.ఆన్ లైన్ బుకింగ్స్ చేసే హెూటళ్లు కొన్ని ధనార్జనే ధ్యేయంగా పని చేస్తున్నాయి . ఓయో లాడ్జీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని చెబితే నిర్వాహకులు ఏకంగా రూమ్స్‌లోనే సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. యువతీయువకులు ఏకాంతంగా గడిపిన దృశ్యాలను చూపించి వారిని చెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నారు. బయటపడితే ఎక్కడ ఇబ్బందులు తలెత్తుతాయోనని అడిగినంత డబ్బును ఏదో ఒకరకంగా తీసుకొచ్చి యువతీయువకులు ముట్టజెబుతున్నారు. శంషాబాద్‌లో జరుగుతోంది ఇదే. గదుల కోసం వచ్చే వారి ఆధార్ , ఇతర గుర్తింపు కార్డులు తీసుకోవాలని పోలీసులు చెబుతున్నా నిర్వాహకులు మాత్రం పెడచెవిన పెడుతున్నారు. ఓయో రూమ్స్ పట్ల సమాజంలోనూ ఒక రకమైన భావన ఏర్పడింది. ఇవి అసాంఘిక కార్యకలాపాలకు నిలయమని పేరు రావడంతో దంపతులు ఎవరైనా సరే ఈ ఓయో రూములకు వెళ్లాలంటేనే భయపడుతున్నారు.

# ప్రజా సమస్యలపై విద్యుత్ పోరాట అమరుల స్ఫూర్తితో ఉద్యమిస్తాం

## సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి




హైదరాబాద్, ( మన వెలుగు ) ఆగస్టు 28 :

స్థానిక తెలంగాణ చౌక్ వద్ద సిపిఎం, సిపిఐ (వామపక్ష పార్టీల) జిల్లా కమిటీల ఆధ్వర్యంలో బషీర్ భాగ్ విద్యుత్ పోరాటంలో అమరవీరులైన బాలస్వామి,రామకృష్ణ, విష్ణువర్ధన్ చిత్రపటా లకు పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించి 2 నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కురి వాసుదేవరెడ్డి సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ. నాటి తెలుగుదేశంలోని చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో విద్యుత్ చార్జీలు తగ్గించాలని, విద్యుత్ రంగాన్ని ప్రైవేటుపరం చేయకూడదని డిమాండ్ చేస్తూ 2000 సంవత్సరం ఆగస్టు 28వ తేదీన వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కార్యక్రమం చేపట్టారని ప్రజలు భారీ సంఖ్యలో హాజరై పోరా టాన్ని ఉధృతం చేస్తున్న దశలో చంద్రబాబు ప్రభుత్వం పాశవీకంగా కాల్పులు జరిపిందని ఈ కాల్పుల్లో బాలస్వామి, రామకృష్ణ విష్ణువర్ధన్, అమరులయ్యారని అనేకమంది గాయాలపాలు అయ్యారని అన్నారు. వారి త్యాగం వృధాగా పోలేదని నేటికీ వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు అందుతుం దంటే ఆనాటి ఉద్యమస్ఫూర్తి నే అన్నారు. గృహ విద్యుత్తు పెరగకుండా బలహీన వర్గాలకు పేదలకు విద్యుత్ సరఫరా మంచినీటి, సరఫరాలకు స్థానిక సంస్థలకు ఇస్తున్న రాయి తీలు ఆనాడు వామపక్షాల ఆధ్వర్యంలో లక్షలాది మంది జరిపిన ఐక్య పోరాటం ఫలితంగానే నేడు విద్యుత్ చార్జీలు పెరగకుండా ఉన్నాయని అన్నారు. నేడు కేంద్ర ప్రభుత్వం మళ్లీ విద్యుత్ మోటార్లకు మీటర్లు పెట్టి ప్రజల నుండి భారీగా పన్నులు వసూలు చేయాలని చూస్తుందని, విద్యుత్ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు ప్రైవేటీకరణ చేసే దిశగా అడుగులు వేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై విద్యుత్ పోరాట అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమిస్తామని ప్రతిజ్ఞ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న రైతు,కార్మిక వ్యతిరేక విధానాలపై వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో కార్యచరణ రూపొందిస్తామని అన్నారు. ఇప్పటికి అనేకమంది రైతులకు రుణమాఫీ కాలేదని, రైతుబంధు డబ్బులు జమ కావడం లేదని,డబల్ బెడ్ రూములు, ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు అందడం లేదని. గత పాలకులు అవలంబించిన ప్రజా వ్యతిరేక విధానాలనే నేటి పాలకులు అనుసరిస్తున్నారని ప్రజా సమస్యలపై నిరంతరం వామపక్ష పార్టీలు ఐక్యంగా బషీర్ బాగ్ విద్యుత్ పోరాట అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమిస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుడికందుల సత్యం, జిల్లా కమిటీ సభ్యులు నరేష్ పటేల్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు,కిన్నెర మల్లమ్మ, సిపిఎం నాయకులు జి. తిరుపతి,గజ్జల శ్రీకాంత్

పున్నం రవి, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు నలువాల సదానందం న్యాలపట్ల రాజు, సదాశివ, సిపిఎం నాయకులు రాయి కంటి శ్రీనివాస్, రోహిత్, బోగేష్, ఆకాష్, సిపిఐ నాయకులు యుగేందర్, మచ్చ రమేష్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా శక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకొని పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్, ( మన వెలుగు ) ఆగస్టు 28 : ఇందిరా మహిళా శక్తి పథకాన్ని వినియోగించుకొని మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమా ర్ సింగ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో డి.ఆర్.డి.ఎ, సెర్ఫ్ అధికారులతో మహిళా శక్తి కార్యక్ర మం అమలుపై నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడ మే ఇందిరా మహిళా శక్తి పథకం ముఖ్య ఉద్దేశమని, ఈ పథకాన్ని జిల్లాలో దిగ్విజయంగా అమలు చేయాలని సూచిం చారు. స్వయం సహాయ సంఘాల ద్వారా పలు రకాల సూక్ష్మ పరిశ్రమలు, వ్యాపారాలను ప్రోత్సహించి సంఘాలలో సభ్యులుగా ఉన్న మహిళల ఆర్థిక స్వావలంబనకు సహకరిం చడం, మహిళల సామాజిక భద్రత కోణంలో సంఘాలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకొందన్నారు.

మహిళలు వ్యాపారం ప్రారంభించే ముందు తమ వద్ద ఉత్పత్తి అయ్యే వస్తువుల మార్కెటింగ్ పై అవగాహన పెంచుకోవా లన్నారు. వ్యాపార రుణాలు సకాలంలో చెల్లించాలన్నారు. డిమాండ్ ప్రతిపాదికన ఏర్పాటు చేస్తే ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. జిల్లాలో వివిధ మండలాలలో ఏర్పాటు చేసే మహిళా క్యా%శీ%టీన్ లను ప్రజల అవసరాలకు అనుగుణంగా చేపట్టాలని అన్నారు. ప్రజా రవాణా ఉన్నటు వంటి స్థలాలలో, రద్దీ గల స్థలాలలో మహిళా క్యా%శీ%టీన్ ఏర్పాట్లు చేసేందుకు చొరవ తీసుకొంటే బాగుంటుందని, అదే విధంగా ఏర్పాట్లు పూర్తి చేసిన మహిళా క్యా%శీ%టీన్ లను ప్రారంభానికి సిద్దం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచిం చారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం పౌల్ట్రీ ఫారాలు, పాడి పశువుల యూనిట్లు, కోళ్ల ఫారాలు, మిల్క్ పార్లర్లు, చేపల విక్రయ కేంద్రాలు,మైక్రో ఎంటర్ప్రైజెస్, స్టిచ్చింగ్ సెంటర్, మీసేవ, ఈవెంట్ మేనేజ్మెంట్, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, కష్టం హైరింగ్ సెంటర్ వంటి 13 యూనిట్లను స్వయం సహాయక సంఘాలు ఏర్పా టు చేసుకొనుటకు ఈ సెక్టార్లలో జీవనోపాధి కల్పించుటకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
గురువారం 29 ఆగస్టు 2024

# మోడల్ స్కూల్ విద్యార్థులకు బస్ లు కల్పించలేని రవాణా మంత్రి

## పొన్నం వైఖరిని దుయ్యబట్టిన బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి



కరీంనగర్ ప్రతినిధి, ( మన వెలుగు ) ఆగస్టు 28 :
కరీంనగర్ జిల్లాలో మోడల్ స్కూల్ లకు ఆర్టీసీ అరకొర బస్ లు కేటాయించడంతో సరైన సమయాని ఇంటికి చేరలేకపోతు న్నారని, ఉదయం 7 గంటలకు ఇంటి నుంచి బయలుదేరిన విద్యార్థులు సాయంత్రం 7 గంటల వరకు ఇంటికి చేరలేకపో తున్నారని, చిన్నారులు అలసిపోయి రావడంతో చదువుకోవ డానికి ఆడుకోవడానికి సమయం లేక విద్యాభివృద్ధి కుంటూ పడుతుంటే రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వేములవాడ పట్టణంలోని భీమేశ్వర ఫంక్షన్ హాల్ లో వేములవాడ రూరల్ మండలం బిజెపి శాఖ అధ్యక్షులు జక్కుల తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించిన వేములవాడ రూరల్ మండల బిజెపి సభ్యత్వ కార్యశాలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ...జిల్లాలో ఉన్నటువంటి మోడల్ స్కూల్ లకు సరిపడ బస్సులు కేటాయించక పోవడం తో బస్ లు రెండు మూడు ట్రిప్పులు వేస్తూ విద్యార్థినీ విద్యార్థులు ఆలస్యంగా ఇంటికి వస్తున్నాడం తో విద్యార్థుల చదువు, భద్రతపై తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని ఫలితంగా మోడల్ స్కూల్ కి వెళ్లవలసిన బడుగు బలహీన వర్గాల పిల్లలు వేలాది రూపాయలు వెచ్చిం చి ప్రైవేట్ స్కూళ్లలో చేరవలసిన ఆగత్యం ఏర్పడిందని రవాణా శాఖ మంత్రి సొంత జిల్లాలోని ఈ విధంగా ఉందంటే రాష్ట్రవ్యాప్తంగా మోడల్ స్కూల్ విద్యార్థుల పరిస్థితి ఊహించుకోవచ్చని సింగిరెడ్డి కృష్ణారెడ్డి దుయ్యబట్టారు.

తమ తమ నియోజకవర్గాల్లోని మోడల్ పాఠశాలలకు బస్సులు కేటాయించవలసిందిగా ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు కూడా ఉత్తరాలు రాసినప్పటికీ పొన్నం ప్రభాకర్ చోద్యం చూస్తున్నారు అని, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్వాకం పేద విద్యార్థులకు చక్కటి విద్యను అందించే ఆదర్శ పాఠశాలలను దెబ్బతీసేదిగా ఉందని తనకు తను విద్యార్థి నాయకుడిగా చెప్పుకునే పొన్నం ప్రభాకర్ ఆదర్శ పాఠశాలల విద్యార్థుల పట్ల వ్యవహరించే తీరు బాధాకరమని సింగిరెడ్డి కృష్ణారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు చిత్తశుద్ధి ఉంటే ఆదర్శ పాఠశాలలకు బస్సుల సంఖ్య పెంచి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. అనంతరం మండల శాఖ అధ్యక్షులు జక్కుల తిరుపతి మాట్లాడుతూ.. సభ్యత్వ నమోదులో రాజన్న సిరిసిల్ల జిల్లాలో వేములవాడ రూరల్ మండలాన్ని అగ్రగామిగా నిలపాలని, బిజెపిలో సభ్యులుగా చేరడానికి బిజెపి రాజకీయాలకు మద్దతుగా నిలబడడానికి ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని అందుచేత కార్యకర్తలు సమాజంలోని ప్రముఖ వ్యక్తులను, మహిళలను యువతను పేద వర్గాల ప్రజలను బిజెపిలో చేర్పించి నరేంద్ర మోడీ తలపెట్టిన వికసితభారత్ యజ్ఞంలో భాగస్వాములను చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు జక్కుల తిరుపతి, ప్రధాన కార్యదర్శి బూరుగుపల్లి పరమేష్, బూత్ కమిటీ కోకన్వీనర్స్ మంద రాజేందర్ తోట రాజశేఖర్ ఉపాధ్యక్షులు రేండ్ల మహేష్ ,ఉప సర్పంచ్ తిరుపతి,మండల కార్యదర్శి గోపు ప్రవీణ్, లింగంపల్లి కుంటయ్య, ముస్కం సంజీవ్, గుండె వెంకటేష్,శక్తి కేంద్ర ఇన్చార్జ్ సామాజిక గౌతమ్, బీజేవైఎం అధ్యక్షులు జంగం వంశీ, ఎస్సి మోర్చ అధ్యక్షులు గుడిసె రమేష్, బూత్ అధ్యక్షులు నరేష్, రాజు, శీను, తిరుపతి, కిషోర్, కరుణాకర్, వంశీకృష్ణ, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎం.ఎల్.హెచ్ పి లకు హెచ్ఐవి మరియు ఎయిడ్స్ లపై అవగాహన శిబిరం



జగిత్యాల, ( మన వెలుగు ) ఆగస్టు 28 : పట్టణంలోని మెడికల్ కాలేజీలో బుధవారం జిల్లాలోని మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ కు, హెచ్ఐవి మరియు ఎయిడ్స్ పై అవగా హన శిబిరం నిర్వహి ంచారు. డాక్టర్ ఎన్ శ్రీనివాస్ ప్రోగ్రాం ఆఫీసర్ టిబి , హెచ్ఐవి అండ్ ఎయిడ్స్ గారు ముఖ్య అతిథిగా ఎం ఎల్ హెచ్ పి లకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా సెక్సువల్లి ట్రాన్స్మిటెడ్ డిసీజెస్ ,మరియు రిప్రొడక్టివ్ ట్రాన్స్మిటెడ్ డిసీజెస్ గురించి క్లుప్తంగా వివరించా రు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ సమీర్ మాట్లాడుతూ సెప్టెంబర్ మరియు అక్టోబర్ మాసంలో హెచ్ఐ వి ఎయిడ్స్ స్క్రీనింగ్ ప్రతి సబ్ సెంటర్ మరియు హెల్త్ వెల్నెస్ సెంటర్లలో జరుపవలెనని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎయిడ్స్ కోఆర్డినేటర్ సురేందర్ రెడ్డి, మరియు ఏఎంఓ సత్యనారాయణ ,హెల్త్ సూపర్వైజర్స్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వ మాటలకు చేతలకు పొంతన లేదు

- ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఫెయిల్
- ప్రభుత్వ వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడానికి రోజుకో డ్రామా చేస్తుంది
- కరీంనగర్ లో కబ్జా గురైన చెరువులను పునరుద్ధరించాలి
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు కళ్యాణ్ చంద్ర



కరీంనగర్ ప్రతినిధి, ( మన వెలుగు ) ఆగస్టు 28 : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఓ మాట అధికారం లోకి వచ్చాక ఓ మాట మాట్లాడుతుందని, ప్రభుత్వ మాటల కు చేతలకు పొంతన లేకుండా పోయిందని , ప్రభుత్వ ఫెయి ల్యూర్స్ , ప్రజా వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడానికి రోజుకో రాజకీయ డ్రామా చేస్తుందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి , సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర విమర్శించారు. బుధవారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలల కాలం అవుతున్న ఏ ఒక్క హామీ ని సక్రమంగా అమలు చేయలేదనీ ఆయన ఆరోపించారు . రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆరు గ్యారంటీల అమలు కోసం గతడిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు దరఖాస్తులను స్వీకరించిందని, దరఖాస్తులన్నింటినీ డిజిటలైజేషన్ చేసి ఆరుగ్యారెంటీల స్కీం లను అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ సర్కార్ నేడు దాని ఊసేత్తడం లేదన్నారు. నేటికీ ఎంతమందికి గ్యారంటీ పథకాలు అమలు చేశారో తెలియని పరిస్థితి ఉందన్నారు. అసలు ప్రజాపాలన దరఖాస్తుల డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తయిందా.. అయితే మొదటి విడత ప్రజాపాలన దరఖాస్తుదారులలో అర్హులకు నేటికీ స్కీములు ఎందుకు వర్తింపజేయడం లేదనీ ఆయన ప్రశ్నించారు. ప్రజలకు ఆరు గ్యారెంటీ లోని పథకాలు సక్రమంగా అమలు చేయకుండా, ఎప్పటిలోగా అమలు చేస్తారో చెప్పకుండా రెండో విడత ప్రజా పాలన దరఖాస్తుల కోసం మళ్లీ ప్రజలంతా రోడ్లపైకి వచ్చే పరిస్థితి తీసుకు వస్తున్నారనీ ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కేవలం మొక్కుబడి వ్యవహా రంగా కనబడుతుందని, అసలు స్కీం లను సక్రమంగా అమలు చేయాలనే ఆలోచన చిత్తశుద్ధి రాష్ట్ర ప్రభుత్వానికి లేదనేది స్పష్టంగా అర్థం అవుతుందన్నారు. స్కీములను సక్రమంగా అమలు చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారనీ తెలిపారు. ప్రభుత్వ ఫెయిల్యూర్స్ , ప్రజా వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడానికి, ప్రజల దృష్టిని డైవర్ట్ చేయడానికి కాంగ్రెస్ రోజుకో రాజకీయ డ్రామా చేస్తుందన్నారు. అధికారంలోకి వచ్చాక స్కీం లను సక్రమంగా అమలు చేయలేని కాంగ్రెస్ కాలేశ్వరం, ఫోన్ టాపింగ్, విద్యుత్ స్కాం ,డ్రగ్స్ ,రైతు రుణమాఫీ లాంటి ముఖ్యమైన బర్నింగ్ ఇష్యులను తెరపైకి తెచ్చి ప్రజల దృష్టిని మరల్చే ప్రయత్నం చేసిందన్నారు. ప్రస్తుతం ఆ అంశాలను డైవర్ట్ చేసి హైడ్రా మీదికి ప్రజల దృష్టి వెళ్లే విధంగా పరిస్థి తులను తీసుకువచ్చారని పేర్కొన్నారు. కుంటలు , చెరువులు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకున్న హైడ్రా ప్రస్తుతం డైవర్షన్ మోడ్ లోకి వెళ్లినట్లుగా కనిపిస్తుంద న్నారు. అందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెరపైకి కొత్తగా హెల్త్, రేషన్ కార్డు కోసం మళ్లీ రెండో విడత ప్రజాపాలనను ప్రకటన చేసి ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నార న్నారు

. ప్రజలకు ఇచ్చిన హామీలను పరిష్కరించాలనే చిత్తశుద్ధి, రాష్ట్రంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలనే ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని ఆయన ఘాటుగా విమర్శించారు ., ఇష్యులను పక్కదారి పట్టించడంలో ప్రజల దృష్టినీ మళ్ళించడంలో కాంగ్రెస్ నెంబర్ వన్ స్థానంలో ఉందని ఎద్దేవా చేశారు. ప్రభుత్వానికి నిజంగా ఇష్యూస్ మీద సీరియస్ నెస్ ఉంటే సమస్యలను పక్కదారి పట్టించ దన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే చెరువులు, కుంటలు, రహదారులు, బఫర్ జోన్ లో నిర్మాణాలు చేసిన ప్రతి ఒక్కరిపై , ఎంతటి వారైనా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే కరీంనగర్ జిల్లాలో కబ్జాలకు గురైన చెరువులను పునరుద్ధరించడానికి తగిన చర్యలు చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

# గణేష్ మండపాల నిర్వాహకులు నవరాత్రులను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

## గణేష్ మండపాల నిర్వహకులు పోలీసు అనుమతి తప్పని సరి
## జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్

మహబూబాబాద్, ( మన వెలుగు ) ఆగస్టు 28 : గణేష్ నవరాత్రులను దృష్టిలో పెట్టుకుని మహబూబాబాద్ జిల్లా పరిధిలో గణేష్ నవరాత్రులు ప్రశాంతంగా నిర్వహించేం దుకుగాను మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖ తరపున గణేష్ నవరాత్రి మండపాల నిర్వహకులకు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ప్రకటన ద్వారా పలు సూచనలు చేశారు. గణేష్ మండపాల నిర్వహకులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తప్పని తీసుకోవాల్సి వుంటుందని. ఇందుకోసం ముందుగా నిర్వహకులు తాము ఏర్పాటు చేసే గణేష్ ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం. నిమజ్జనం తేదీ, ప్రదేశం మొదలైన సమాచారంతో తెలంగాణ పోలీస్ శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్సైట్ %ట్ట్రజూం://జూశీశ్రీఱషవ-జూశీత్‌ఖశ్రీ.ంజూశీశ్రీఱషవ.ువశీజ.ఱఅ% ద్వారా మండపాల నిర్వహకులు పూర్తి వివరాలను నమోదుచేసు కోని రిజిస్ట్రేషన్ చేసుకోవాలి, దరఖాస్తు చేసుకున్న అనంతరం సంబంధిత స్టేషన్ పోలీస్ అధికారులు ఆన్ లైన్ ద్వారా అనుమతులు జారీచేస్తారని తెలిపారు.గణేష్ మండపాలను ఎవరికి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలని,మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో అనుమతులు తీసుకోవాలని,గణేష్ మండపాల కొరకు విద్యుత్ శాఖ వారి అనుమతితోనే కనెక్షన్ తీసుకో వాలని, షార్ట్ సర్క్యూట్ జరుగకుండా మంచి నాణ్యత గల వైరును ఉపయోగించాలని,గణేష్ మండపాల నిర్వాహ కులు వారి మండపాల కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్లతో కూడిన ఫ్లెక్సీలను మండపంలో ఏర్పాటు చేయాలని,వృద్ధులు, చదువుకునే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా తక్కువ శబ్దకాలుష్యంతో స్పీకర్లను ఏర్పాటు చేసుకోవాలని, సుప్రీం కోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలని, మండపాల్లో ఎట్టిపరిస్థితులోను డిజేను ఏర్పాటు చేయరాదని, గణేష్ ప్రతిమలు కూర్చుండ బెట్టే ప్రదేశంలో షెడ్ నిర్మాణంలో మంచి నాణ్యత గల షెడ్ ఏర్పాటు చేయాలని, గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలని,గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శను దృష్టిలో వుంచుకోని మండపాలలో భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించాలని,గణేష్ మండపాల వద్ద ఎప్పుడైన అగ్ని ప్రమాదం సంభవించి నప్పుడు ముందు జాగ్రత్తలో భాగంగా దగ్గరలో రెండు బకెట్ల నీళ్లు ఏర్పాటు చేసుకోవాలని,గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట అడటం, లక్కీ డ్రాలు నిర్వహించడం, అసభ్యకరమైన నృత్యాల ఏర్పాటు, అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం, పాటలు పాడటంపై పూర్తిగా నిషేధమని, విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి,



పోలీసు అధికారులతనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారని, మండపాల్లో ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లుయితే తక్షణమే డయల్ 100 కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.

# మున్సిపల్ కార్మికుల కనీస అవసరాలు తీర్చడం బల్దియా బాధ్యత

## మల్యాల సుజిత్ కుమార్, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు

కరీంనగర్ ప్రతినిధి, ( మన వెలుగు ) ఆగస్టు 28 : కరీంనగర్ జిల్లాలోని మిగితా పట్టణాల్లో ప్రజలకు శు భ్రమైన వాతావరణం కల్పించి సుందర నగరానికి తోడ్పాటునిచ్చే నగరపాలక సంస్థలో పనిచేస్తున్న పారిశు ధ్య కార్మికులకు, చెత్తని తీసుకెళ్లే వాహనాల డ్రైవర్లకు, మిగతా కార్మికులకు విధినిర్వహణలో కావాల్సిన అన్నిరకాల సదుపాయాలను కల్పిస్తూ వారి ఆరోగ్య సంరక్షణకు కట్టుబడాల్సిన బాధ్యత నగరపాలక సంస్థదేనని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు మల్యాల సుజిత్ కుమార్ అన్నారు. చాలా మంది కార్మికులకు వర్షం నుండి సంరక్షించే రైన్ కోట్ లేవని, చేతులకు గ్లౌసెస్, చెత్తనుండి వ్యాపించే బ్యాక్టీరియాల వల్ల చర్మ వ్యాధుల నుండి కాపాడుకునేందుకు కావాల్సిన కాస్మొ టిక్స్ కార్మికులకు అందటం లేదని అన్నారు. వీటికి సంబంధిం చిన బడ్జెట్ నగరపాలక సంస్థ కేటాయించి వెంటనే కార్మికుల కు అన్ని వసతులు కల్పించాలని బల్దియా అధికారులను కోరుతున్నామని మల్యాల సుజిత్ కుమార్ అన్నారు.

